**A**

**CCE RF/PF/RR/ PR/NSR/NSPR**
**FULL SYLLABUS**

ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಲಿ,
ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003

**KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD,**
**MALLESHWARAM, BENGALURU – 560 003**

ಮಾರ್ಚ್/ಏಪ್ರಿಲ್ 2024 ರ ಪರೀಕ್ಷೆ - 1

**MARCH/APRIL 2024 EXAMINATION - 1**

# ಮಾದರಿ ಉತ್ತರಗಳು

# MODEL ANSWERS

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **04-L** CODE No. : **04-L**

# ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

# Subject : First Language — TELUGU

(ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / ಶಾಲಾ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಎನ್.ಎಸ್.ಆರ್. / ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್.)

(**Regular Fresh / Private Fresh / Regular Repeater / Private Repeater / NSR / NSPR**)

ದಿನಾಂಕ : 25. 03. 2024 ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100

**Date : 25. 03. 2024 ]** **[ Max. Marks : 100**

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| **I.** | సరియైన జవాబును ఎన్నుకొని రాయడం : (ప్రతి జవాబుకు 1 మార్కు) | **6 × 1 = 6** |
| 1. | కొఱకున్, కై — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు<br>(ఎ) ప్రథమా విభక్తి (బి) ద్వితీయా విభక్తి<br>(సి) తృతీయా విభక్తి (డి) చతుర్థీ విభక్తి<br>***జవాబు :*** (డి) చతుర్థీ విభక్తి | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 2. | దుర్యోధనుడు, శకుని, భీముడు, దుశ్శాసనుడు — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి<br>(ఎ) శకుని (బి) దుర్యోధనుడు<br>(సి) భీముడు (డి) దుశ్శాసనుడు<br>**జవాబు :** (సి) భీముడు | |
| 3. | 'సాగరం' — ఇది ఈ గణమగును<br>(ఎ) 'భ' గణం (బి) 'న' గణం<br>(సి) 'ర' గణం (డి) 'త' గణం<br>**జవాబు :** (సి) 'ర' గణం | |
| 4. | 'రాజాధిరాజు' — ఇది ఈ సంధియగును<br>(ఎ) సవర్ణదీర్ఘ సంధి (బి) గుణ సంధి<br>(సి) యణాదేశ సంధి (డి) వృద్ధి సంధి<br>**జవాబు :** (ఎ) సవర్ణదీర్ఘ సంధి | |
| 5. | 'అష్టదిగ్గజములు' — ఇది ఈ సమాసమగును<br>(ఎ) ద్వంద్వ సమాసం (బి) ద్విగు సమాసం<br>(సి) షష్ఠీతత్పురుష సమాసం (డి) కర్మధారయ సమాసం<br>**జవాబు :** (బి) ద్విగు సమాసం | |
| 6. | నీరు, తోయం, జలం — ఈ పదాలకు సరియైన పర్యాయ పదం<br>(ఎ) అగ్ని (బి) ఉదకం<br>(సి) వాయువు (డి) క్షీరము<br>**జవాబు :** (బి) ఉదకం | |
| **II.** | **కింది వాటికి పద సంబంధాలు : (ప్రతి జవాబుకు 1 మార్కు)** | **4 × 1 = 4** |
| 7. | ఐ, ఔ లు : వృద్ధులు :: అ, ఈ, ఏ లు : ......................... .<br>**జవాబు :** త్రికములు | |
| 8. | గుణం : గొనం :: విద్య : ......................... .<br>**జవాబు :** విద్దె | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 9. | ధైర్యం × అధైర్యం :: ఆశ × ......................... .<br>**జవాబు :** నిరాశ | |
| 10. | ధేనువు = ఆవు :: క్రేపు = ......................... .<br>**జవాబు :** దూడ | |
| **III.** | **ఒక వాక్యములో జవాబులు రాయండి :** | **7 × 1 = 7** |
| 11. | కుంతీదేవి ఎలాంటి పుత్రులను కన్నది ?<br>**జవాబు :**<br>కుంతీదేవి మహాపరాక్రమవంతులైన కుమారులను కన్నది. | |
| 12. | ఘోషయాత్రకు వెళ్ళటానికి పురికొల్పినదెవరు ?<br>**జవాబు :**<br>కర్ణుడు ఘోషయాత్రకు పురిగొల్పారు. | |
| 13. | ఇన్‌ఫోసిస్ అధినేత ఎవరు ?<br>**జవాబు :**<br>ఇన్‌ఫోసిస్ అధినేత నారాయణమూర్తి. | |
| 14. | రైతుకు బాగా పరిచయమైన గ్రంథాలు ఏవి ?<br>**జవాబు :**<br>రామాయణ, మహాభారతములు రైతుకు బాగా పరిచయమైన గ్రంథాలు. | |
| 15. | కవులు, కళాకారులు దేనిని ప్రతిఘటించాలి ?<br>**జవాబు :**<br>కవులు, కళాకారులు అశ్లీల సాహిత్యాన్ని ప్రతిఘటించాలి. | |
| 16. | 'సామెతను' సంస్కృతంలో ఏమని పిలుస్తారు ?<br>**జవాబు :**<br>'సామెతను' సంస్కృతంలో సూక్తి లేదా సుభాషితమని పిలుస్తారు. | |
| 17. | తండ్రిమాట కోసం అడవికి వెళ్ళింది ఎవరు ?<br>**జవాబు :**<br>తండ్రిమాట కోసం అడవికి వెళ్ళింది రాముడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| IV. | **మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :** | **10 × 2 = 20** |
| 18. | రామాయణానికి, ఆనెగొందికి గల సంబంధమేమి ?<br>***జవాబు :***<br>పవిత్రమైన రామాయణ కాలంలో 'ఆనెగొందియే' కిష్కింధ అనే పేరుతో వర్ధిల్లింది. ఈ పరిసరాలు రామలక్ష్మణులు, వాలి, రావణు డు మొదలైన వారి పాదముద్రలతో ఒప్పారినవి. | |
| 19. | కవికి హాయిగొల్పినదేది ?<br>***జవాబు :***<br>కానుగచెట్ల నీడలో ఒక స్వప్నశయ్య మీద మహాంధకారంలో హాయిగా శాశ్వతంగా నిద్ర పోవడం వల్ల కవి మనస్సు శాంతి పొందింది. | |
| 20. | తల్లి మాటలు విని కర్ణుడు ఏమని సమాధానమిచ్చాడు ?<br>***జవాబు :***<br>తల్లి మాటలు విని కర్ణుడు కుంతీదేవితో "ఓ తల్లి!" ఈనాడు మనమిరుపురం ఇదే మొదటిసాగిగా ఇదే చివరి సారిగా కలిశాము. లోకమంతా నన్ను కయ్యానికి కాల దువ్వుతానని, కారుకూతలు కూస్తానని, తమకు యిష్టమొచ్చినట్లు అనుకొంటారు. రాజరాజు మెప్పుకోసం, పాండవుల పై ద్వేషం లేకున్నా నా పరాక్రమాన్ని అంతా ఆయనకోసం రాబోయే యుద్ధం కోసం ఎప్పుడే ఇచ్చాశాను అనిసమాధానమిచ్చాడు. | |
| 21. | పాండవాంగన ఎలా బాధపడాలని కర్ణుడు ఆశిస్తాడు ?<br>***జవాబు :***<br>దుర్యోధనుని భార్యలు ఎంతో గొప్ప సంపదలతో తుల తూగుతుండటం చూసిన ఆ ద్రౌపది పట్టుదప్పి, తనకు తానే నిందించుకొంటూ మనసులో బాధపడాలని కర్ణుడు ఆశిస్తాడు. | |
| 22. | ఉద్యోగి జీవితం ఎలా సాగిపోతుంది ?<br>***జవాబు :*** | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | ఒకే విధమైన పని గానుగ ఎద్దులాగా, గతి ఉన్నా ప్రగతి లేనట్లు సాగిపోతూ ఉండాలి. అందుకు నెలనెలా కచ్చితమైన జీతం అందుతుంటుంది. పై వాళ్ల సూచనల మేరకు, తన ఆలోచనలతో పని లేకుండా, ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ఉద్యోగి జీవితం గడిచిపోతుంటుంది. | |
| 23. | రైతుకు ఇష్టమైన ఆటలు ఏమిటి ?<br>***జవాబు :***<br>పులి జూదము, పాచికలాట, చదరంగము, పచ్చీసు మొదలైనవిరైతుకు ఇష్టమైన ఆటలు. | |
| 24. | సాహిత్య కళాభిజ్ఞతను ఎలా పొందవచ్చు ?<br>***జవాబు :***<br>సాహిత్యతత్త్వం ఎక్కువగా భావనా బలం మీద ఆధారపడి ఉంటుంది. ఆలోచనా బలాన్ని పుంజుకోవాలంటే, నిదానమైనా మంచి పునాదుల మీద సాహిత్యాభిరుచి పెరగాలి. ప్రాచీన ఆధునిక భావనలకు పడపోతగా తయారైన పద్య, గద్య సంకలన గ్రంథాలను తరచుచూస్తూ వీలయితే కొన్నింటిని కంఠస్థం చేయాలి. ఈ కృషివల్ల ఎవరికి వారు సాహిత్య కళాభిజ్ఞతను పొందగలరు. | |
| 25. | సామెతలు ఎన్నిరకాలు ?  అవి ఏవి ?<br>***జవాబు :***<br>సామెతలు రెండు రకాలు. అవి<br>1. గ్రంథస్థ సామెతలు  2. జనప్రియ సామెతలు. | |
| 26. | వృద్ధ మాతాపితల పరిస్థితి ఎలాంటిది ?<br>***జవాబు :***<br>కష్టసుఖాల్ని, మానావమానాల్ని, ప్రశంసాభిశంసల్ని, లెక్క చేయకుండా, జీవన సమరంలో రెక్కలు ముక్కలు చేసుకొని పోరాడుతారు. తమ సంతానానికొక దారి యేర్పరచి, తమకు మాత్రం ఏదారి లేక జీవన | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | సంధ్యలో బిక్కు బిక్కు మంటూ, కాటికే మా బ్రతుకు కాబట్టలేదు అన్నట్లు విలపించే అభాగ్యులు తల్లిదండ్రులు. | |
| 27. | భట్టుమూర్తి ఎలాంటివాడు ? అతనికి గల కవితా లక్షణాలేమిటి ?<br>**జవాబు :**<br>భట్టుమూర్తి సంగీత, సాహిత్య కళానిపుణుడు. శతలేఖినీ పద్మ సంధాన ధౌరేయుడు. ఘటికా శత గ్రంథకరణ ధుర్యుడు. | |
| **V.** | **కవి కాలము, బిరుదము మరియు రచనలు రాయడం :** | **2 × 3 = 6** |
| | కవి, కాలం | 1 మార్కు |
| | బిరుదం | 1 మార్కు |
| | రచనలు | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 28. | డా. దాశరథి కృష్ణమాచార్యులు<br>**జవాబు :**<br>కాలము : 1927-87<br>బిరుదు : కళాప్రపూర్ణ<br>రచనలు : అగ్నిధాగ, రుద్రవీణ, మహాంధ్రోదయం, పునర్నవం, అమృతాభిషేకం, కవితా పుష్పకం, నవమంజరి, దాశరథీ శతకం, తిమిరంతో సమరం, ఆలోచనాలోచనాలు, గాలిబ్ గీతాలు మొదలైనవి.<br>విశేషాలు : ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా ఉన్నారు. | |
| 29. | శ్రీ పి.వి. చలపతి రావు<br>**జవాబు :**<br>కాలము : ఆధునిక కాలము<br>రచనలు : నిశితపరిశీలనం, సులభశైలి, జాతీయమైన పలుకుబడి ప్రధాన లక్షణాలు.<br>విశేషాలు : బద్రుకా వాణిజ్యసాయం కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా పని చేసి నివృత్తి చెందారు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|

**VI.** **పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము :** **1 × 3 = 3**

30. పులికి ప్రదక్షిణించి తలపుంబటకున్ సదృశ్యంబుగాగనన్

***జవాబు :***

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| పులికి | ప్రదక్షి | ణించి త | లపుంబ | టకున్ స | దృశ్యంబు | గాగనన్ |

*లక్షణములు :*

1) పై పాదమునందు వరుసగా న, జ, భ, జ, జ, జ, ర అను గణములున్నవి.
2) ప్రతి పాదమునకు 21 అక్షరముల గలవు.
3) 1-11 వ అక్షరములకు యతి మైత్రి కలదు.
4) ప్రాస నియమము కలదు.
5) ఇది వృత్త పద్యము.
6) పై పాదము చంపకమాల వృత్తపద్యమునకు చెందినది.

**VII.** **కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :** **1 × 3 = 3**

31. రాముడు కృష్ణుని వలె సుందరమైనవాడు.

***జవాబు :***

1) ఉపమేయం : రాముడు
2) ఉపమానం : కృష్ణుని
3) ఉపమావాచకం : వలె
4) సమానదర్మం : సుందరమైనవాడు

ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను వర్ణించి చెప్పుటవలన ఉపమాలంకారమగును.

**VIII.** **ఏదేని ఒక సామెతలను వివరించడం :** **1 × 3 = 3**

32. సాధనమున పనులు సమకూరుధరలోన.

***లేదా***

కడవంత గుమ్మడికాయ కత్తిపీటకులోకువ.

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | ***జవాబు :*** | |
| | సామెత విశిష్టతకు | 1 మార్కు |
| | ఉదాహరణకు | 1 మార్కు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| **IX.** | **సందర్భములను వివరించండి :** | **6 × 3 = 18** |
| | కవి పరిచయం | 1 మార్కు |
| | సందర్భము | 1 మార్కు |
| | వివరణ | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 33. | వనధి లోపల లంక వడిగూలగంటి. | |
| | ***జవాబు :*** | |
| | *పరిచయం :* పై వాక్యాన్ని గోన బుద్ధారెడ్డి రంచించిన 'త్రిజటా స్వప్నం' పాఠంలోనిది. | |
| | *సందర్భం :* త్రిజట తన కలను గురించి రాక్షస స్త్రీలకు తెలియజేయు సందర్భంలోనిది. | |
| | *వివరణ :* తోరణాల సమూహంతో లంకా పట్టణమంతా సముద్రంలోకి కూలిపోవడం చూశాను అని దీని భావము. | |
| 34. | మూతినిడకు ముగ్రసత్త్వములు గల నీటన్. | |
| | ***జవాబు :*** | |
| | *పరిచయం :* పై వాక్యము అనంతామాత్యుడు రచించిన 'వాత్సల్యం' పాఠంలోనిది. | |
| | *సందర్భం :* ఆవు తన దూడకు హితవచనాలు చెప్పే సందర్భంలోనిది. | |
| | *వివరణ :* నూతుల దరుల్లోను, లోతైనచోట్ల, ఎంతలేత గడ్డి | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | ఉన్నా, ఆశతో దాన్ని మేయడానికి వెళ్ళవద్దు. అపాయకరమైన జీవులున్న నీటిని తాగడానికి వెళ్ళకు అని ఆవు తన దూడకు హితవచనాలు చెప్పెనని వివరణ. | |
| 35. | ఎవ్వడింక వదలింపగనోపెడు మోహబంధముల్. | |
| | *జవాబు :* | |
| | *పరిచయం :* పై వాక్యాన్ని పిల్లల మర్రి పినవీరభద్రుడు రచించిన 'మమకారం' పాఠంలోనిది. | |
| | *సందర్భం :* శకుంతలను అత్తవారింటికి పంపుతూ కణ్వుడు జాగ్రత్తలు చెప్పు సందర్భంలోనిది. | |
| | *వివరణ :* మునిశ్రేష్ఠులలోనే, ఇంద్రియాలను జయించిన వాడు అంతటి గొప్పవాడైన కణ్వుడు ప్రేమతో పెంచిన శకుంతలపై తనకున్న ప్రేమబంధాన్ని తెంచుకోలేకపోయాడని వివరణ. | |
| 36. | ఆమె భావోద్వేగం వర్ణనాతీతం. | |
| | *జవాబు :* | |
| | *పరిచయం :* పై వాక్యము 'కల్పనా చావ్లా' పాఠంలోనిది. | |
| | *సందర్భం :* కల్పనా చావ్లా గురించి పాఠకులకు తెలుపుతున్న సందర్భం. | |
| | *వివరణ :* ప్రప్రథమ భారతీయ విమానచోదకుడు అయిన జె.ఆర్.డి. టాటా కల్పనకు స్ఫూర్తిదాయకం. ఆయన పయనించిన విమానాన్ని తొలిసారిగా చూసినపుడు. ఆమె భావోద్వేగం వర్ణనాతీతం అని వివరణ. | |
| 37. | కాయలతోపాటు కౌరవులును జలజల రాలి పడినారు. | |
| | *జవాబు :* | |
| | *పరిచయం :* పై వాక్యమును శ్రీ దీపాలపిచ్చయ్య శాస్త్రి రాసిన 'కలహ కారణం' పాఠంలోనిది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | సందర్భం : భీముని చిలిపి చేష్టలను గురించి వివరించు సందర్భంలోనిది.<br>వివరణ : ఒకమాటు, కౌరవులు కొందరు పండ్లు కొరకొక చెట్టెక్కి యుండగా చూచి, భీముడా చెట్టును బిట్టుగా తన్నినాడు. ఆ తన్నుతో కాయలతో పాటు కౌరవులను జలజల రాలి పడినారని వివరణ. | |
| 38. | ఏ పుట్టలో ఏ పామున్నదో ఎరుగుట దుర్లభం కదా!<br>***జవాబు :***<br>పరిచయం : పై వాక్యాన్ని డా. అంతటి నరసింహం రచించిన 'భువనవిజయం' పాఠంలోనిది.<br>సందర్భం : రాయలు నాగమనాయుడి ప్రవర్తనను అనుమానించు సందర్భంలోనిది.<br>వివరణ : రాయలు నాగమ నాయుడి ప్రవర్తనను అనుమానించగా దానికి సమాధానముగా అప్పాజీ రాయలతో పరికింతుము ప్రభూ! ఏ పుట్టలో ఏ పామున్నదో ఎరుగుట దుర్లభము కదా అని అనుటయే దీని వివరణ. | |
| **X.** | **పద్య సారాంశమును రాయడం :** | **1 × 4 = 4** |
| 39. | ఈవు పెట్టక అన్నమేలేదు భువికి<br>నీవు పోయక నీరమేలేదెవరికి<br>నీవింత కష్టించి నిర్మించకున్న<br>కంటకాటవిగాక కలదె మానుషత ?<br>***జవాబు :***<br>రైతు పెట్టుపోతలు లేనినాడు ఈ భూమండలానికి అన్నం నీళ్ళు లేవు. నువ్వు శ్రమించనిచో ఈ నేలపై మానవత్వం నశించి, ఈ భూమండల మంతా ముళ్ళు అడవిగా మారి ఉండేది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | | అంకములు |
|---|---|---|---|
| XI. | క్రింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : | | 1 × 4 = 4 |
| | | ప్రతి పాదమునకు | 1 మార్కు |
| | | నాలుగు పాదములకు | 4 మార్కులు |
| 40. | భూషలుగావు మర్త్యులకు ………………………………<br>………………………………………………………<br>………………………………………………………<br>……………………………… నశియించునన్నియున్.<br>***లేదా***<br>ఆకాశంబును ……………………………………………<br>………………………………………………………<br>………………………………………………………<br>…………………………………………… భక్తచింతామణీ!<br>***జవాబు :***<br>భూషలుగావు మర్త్యులకు భూరిమయాంగద తారహారముల్<br>భూషితకేశపాశమృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్<br>భూషలుగావు పూరుషుని భూషితు జేయుఁబవిత్రవాణి, వా<br>గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించునన్నియున్.<br>***లేదా***<br>ఆకాశంబును భూమియున్ పుటలు రెండందెల్ల నీ శక్తియున్<br>నీ కారుణ్యము నీ మహత్వమును నీ నేర్పాదిగా నన్నియున్<br>నీకుజ్జ్వల్ చదువంగ వ్రాసితివి తండ్రీ! భావ గర్భంబుగా<br>నాకేమర్థముగాదు నేర్పవె, యనంతా భక్తచింతామణీ! | | |
| XII. | ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయడం : | | 2 × 4 = 8 |
| | | విషయానికి | 3 మార్కులు |
| | | భాషాశైలికి | 1 మార్కు |
| | | మొత్తం | 4 మార్కులు |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 41. | ఇంద్ర సభలోనికి ప్రవేశించిన వజ్రనాభుని దౌష్ట్యాలను వివరించండి.<br>***లేదా***<br>కశ్యపుడు ఇంద్రుని ఆపద నుంచి ఎలా గట్టెక్కించాడు ?<br>***జవాబు :***<br>వజ్రనాభుడనే రాక్షసుడు బ్రహ్మను గురించి తపస్సు చేయగా బ్రహ్మ అతని తపస్సు మెచ్చి వజ్రపురి అనే నగరాన్ని నిర్మించి ఇచ్చాడు. వజ్రనాభుడు సమస్తభోగాలను అనుభవిస్తూ తన పొగరుబోతు తనంతో తన సైన్యాన్ని నందనోద్యానవనంలో విడిది చేయించాడు. బ్రహ్మ ఇచ్చిన వరం వల్ల అతనిని ఎవరూ ఎదిరించ లేక పోయారు. ద్వారకా నగరాన్ని చూసిన ఆనందంలో మునిపటిలాగా నేను కనబడవచ్చు కానీ నా శరీరం కాంతిని కోల్పోయింది.<br>అది అలా ఉండగా వజ్రనాభుడు ఒకనాడు తన సైన్యంతో పాటు నా మందిర ద్వారం దగ్గరకు వచ్చాడు. నీతో పని ఉంది మాట్లాడాలి అని లోనికి చెప్పి పంపించాడు. నేను అందుకు తగిన వాళ్ళను నియమించాను. అప్పుడు మెరికల లాంటి గట్టి రాక్షసులు ఎంతో మంది కండకావరంతో లోనికి గబగబా జొరబడ్డారు. ద్వారపాలురను ఎడాపెడా తన్నారు. అతడు వచ్చి గర్వంతో నా ఆసనంలో దర్జాగా కూర్చున్నాడు.<br>అతనితో పాటు బలవంతంగా అతని అనుచరులందరూ సభలోని మునులు మొదలైన వారిని రెట్టబట్టుకొని అవతలకు ఈడ్చివేసి, తనకు తామే వాళ్ళకు కావలసిన ఆసనాలు ఆక్రమించుకొన్నారు. ఇదంతా చూస్తూ తాపసులు, దేవతలు ఆశ్చర్యంతో బిక్కుబిక్కుమంటూ అక్కడక్కడా ఒదిగిపొయ్యారు.<br>***లేదా***<br>వజ్రనాభుడు స్వర్గాధిపత్యం కోసం ఇంద్రుని పై దండెత్తి | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | ఇంద్రునితో నీవు ఎంతకాలం స్వర్గాన్ని పాలించావో, నేను అంతేకాలం పాలించడం న్యాయం. అని అన్నాడు. కశ్యపుని సంతానమైన మీకు, దానవులమైన మాకు రాజ్యాధికారం సమానము. కాబట్టి రాజ్యాన్ని వదిలి వెళ్ళకపోతే నిన్ను చంపగలనని వజ్రనాభుడు అన్నాడు. దానికి ఇంద్రుడు నవ్వుతూ ఆ దానవునితో ఇరువురం అన్యోన్యంగా బ్రతికే మార్గం ఆలోచించాలి. ఓ దానవేంద్రా! మనం యిరుతెగల వారము కశ్యపుని సంతానమైనందున మన వివాదం పరిష్కరించడానికి అతడే తగినవాడు. అతడు స్వర్గాధిపత్యం ఇవ్వమంటే తప్పకుండా ఇస్తానని చెప్పి బృహస్పతి మొదలైనవారిని సహాయకులుగా మహాదైత్యుని వెంబడి కశ్యపుని దగ్గరకు వెళ్ళారు. అప్పుడు ఆ తపోధనుడు యజ్ఞం చేస్తున్నందున వారి వివాదాన్ని ఆ యజ్ఞం పూర్తి అయ్యాక చూస్తానని, రాక్షసుని తగిన మాటలతో శాంతింప చేసి, అతన్ని వజ్రపురి నగరానికి వెళ్ళమని అజ్ఞాపించాడు. ఈ విధంగా కశ్యపుడు ఇంద్రుని ఆపద నుండి గట్టెక్కించాడు. | |
| 42. | కంబారగారి బాల్యం, విద్యాభ్యాసం గురించి రాయండి.<br>***లేదా***<br>కంబారగారి నవలా రచనను గురించి వివరించండి.<br>***జవాబు :***<br>చంద్రశేఖర కంబారగారు 1937 వ సంవత్సరం జనవరి 2 న జన్మించారు. వీరు బెళగావి జిల్లాలోని హుక్కేరి తాలూకాలోని ఘోడగేరి అనే కుగ్రామం. ఆ గ్రామంలోని ఒక నిరుపేద కుటుంబంలో కంబార మూడవ సంతానంగా జన్మించారు. చిన్నతనంలో తల్లినోట విన్న జానపదగీతాలు, ఊళ్ళో ప్రదర్శించే బయలాటలు, సంగ్యా-బాళ్య డప్పులాట, లావణీగీతాల ఆలాపన కంబార మనస్సులో చెరగని ముద్రవేశాయి. ఇలాంటి స్వచ్ఛమైన, సమృద్ధమైన గ్రామీణ వాతావరణం కంబారగారి విశిష్ట సాహితీ | |

<table>
<tr><th>ప్రశ్నల సంఖ్య</th><th>ప్రశ్నానుసార మౌల్యమాపనం</th><th>అంకములు</th></tr>
<tr><td></td><td>ప్రతిభను రూపొందించింది.<br>చదువుకోవాలని కంబార తహతహ. అతని ఈ ఆకాంక్షకు నిరుపేదరికం ఆంటంకమైంది. ఆ సమయంలో ఆదుకున్నవాడు దానప్ప అనే ఆప్తమిత్రుడు. కాని అతని అకాల మరణంతో కంబార పరిస్థితి అయోమయ మయింది. ఆ సమయంలో బాలప్ప మాస్టారు కంబారగారికి దారి దీపమయ్యాడు. బెళగావిలోని నాగనూరు మఠంలో చేర్చి మహోపకారం చేశాడు. అక్కడ కంబార కృష్ణమూర్తి మాస్టారి అభిమానాన్ని చూరగొన్నాడు అప్పటి నుండి కంబారగారి జీవితంలో పురోగమనమేగాని తిరోగమనం అన్న మాటకు చోటే లేదు.<br>లేదా<br>కావ్య నాటక రంగాల్లోనే కాక నవలా రచనలో కూడా కంబారగారిది అందెవేసిన చేయి. ‘అణ్ణతంగి’, ‘కరిమాయి’ జి.కె. మాస్తరిన ప్రణయ ప్రసంగ, ‘సింగారవ్వ మత్తు అరమనె’ శిఖర సూర్య, అనే నవలలు రచించారు. వీటిలో జి.కె. మాస్తరిన ప్రణయ ప్రసంగ హిందీ భాషలోనికి అనువదింపబడింది. ‘సింగారవ్వ మత్తు అరమనె’ నవల కన్నడ సాహిత్య అకాడెమీ బహుమతులను గెల్చుకోవడమేకాక హిందీ, మలయాళం, ఆంగ్ల భాషలలోనికి కూడా అనువదింపబడింది. ‘శిఖర సూర్య’ బృహత్ నవల టాగూర్ సాహిత్య ప్రశస్తిని పొందడం కంబారగారి నవలా రచనా శ్రేష్ఠతకు పరాకాష్ఠ.</td><td></td></tr>
<tr><td>XIII.</td><td>అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం : (ప్రతి జవాబుకు 2 మార్కులు)</td><td>1 × 4 = 4<br>( 2 × 2 = 4 )</td></tr>
<tr><td>43.</td><td>ప్రాంతాలు వేరైనా, భాష ఏదైనా అక్షరాభ్యాసానికి వాడేది పలక మాత్రమే. ఓనమాలకు ప్రతీకగా అంతర్జాతీయ స్థాయిలో మార్కాపురం పలకఖ్యాతిగాంచింది. పలకను భారతదేశంలో</td><td></td></tr>
</table>

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
| --- | --- | --- |
| | మొదటి సారిగా 1914 లో ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం గ్రామానికి చెందిన కృష్ణమూర్తి అనే వ్యక్తి కనుగొన్నారు. ఇసుకపై జరిగే అక్షరాభ్యాసం అప్పటి నుంచి పలకనెక్కింది. కృష్ణమూర్తి సైన్యంలో పని చేస్తూ యుద్ధ సమయంలో పారిపోయి వచ్చి మార్కాపురం పలక గనుల్లో తలదాచుకొన్నాడు. ఆ సమయంలోనే అక్కడి రాళ్ళతో ఒక రాయిపై మరో రాయితో రాయగా అద్భుతంగా అందంగా అక్షరాలు కనిపించాయి. అలాగే అక్కడ కొండల్లో దొరికిన రాయి. పొరలు పొరలుగా చీల్చవచ్చని గ్రహించాడు.<br>కృష్ణమూర్తి చతురస్రాకారంలో రాయిని తయారుచేసి కుమారుడికి ఇవ్వడంతో ప్రజలందరూ ఆశ్చర్యపోయారు. అనంతరం కొద్దికాలానికి పలకకు రక్షణగా ఫ్రేమ్ బిగించాడు. దీంతో ఈ విషయం చుట్టుప్రక్కల వ్యాపించి రాయవరం ప్రాంతంలో పలుగు, పార పట్టి రాయి తవ్వకం ప్రారంభించారు. క్రమేణా రాయవరంలో ఫ్యాక్టరీలు వెలసి పలకల తయారీ ప్రారంభమైంది.<br>*ప్రశ్నలు :*<br>అ) భారతదేశంలో మొదటిసారిగా పలకను, ఎవరు ఎప్పుడు కనుగొన్నారు ?<br>ఆ) రాయవరంలో పలకల తయారీ ఫ్యాక్టరి ఎలా ప్రారంభమైంది ?<br>***జవాబు :***<br>అ) భారతదేశంలో మొదటి సారిగా 1914 లో ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం గ్రామానికి చెందిన కృష్ణమూర్తి అనే వ్యక్తి కనుగొన్నారు.<br>ఆ) కృష్ణమూర్తి చతురస్రాకారంలో రాయిని తయారుచేసి కుమారుడికి ఇవ్వడంతో ప్రజలందరూ ఆశ్చర్యపోయారు. అనంతరం కొద్దికాలానికి పలకకు రక్షణగా ఫ్రేమ్ | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | బిగించాడు. దీంతో ఈ విషయం చుట్టుప్రక్కల వ్యాపించి రాయవరం ప్రాంతంలో పలుగు, పార పట్టి రాయి తవ్వకం ప్రారంభించారు. క్రమేణా రాయవరంలో ఫ్యాక్టరీలు వెలసి పలకల తయారీ ప్రారంభమైంది. | |
| **XIV.** | ***ఒకదానికి లేఖ రాయడం :*** | **1 × 5 = 5** |
| 44. | మీ నగరంలో దోమల బెడద నివారించమని మున్సిపల్ శాఖా అధికారిగారికి ఒక లేఖ వ్రాయుము.<br>***లేదా***<br>మీ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవం గురించి వివరిస్తూ నీ మిత్రునికి లేఖ వ్రాయుము.<br>***జవాబు :*** | |
| | స్థలం, తేది, సంబోధన | 1 మార్కు |
| | విషయానికి | 2 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | చిరునామ | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |
| **XV.** | ***ఒక వ్యాసమును రాయడం :*** | **1 × 5 = 5** |
| 45. | విద్యార్థులు – సంఘసేవ.<br>***లేదా***<br>వార్తాపత్రికలు.<br>***జవాబు :*** | |
| | ఉపోద్ఘాతము | 1 మార్కు |
| | విషయానికి | 3 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |